# ప్రతి కార్యకర్తకు అండగా బీఆర్ఎస్

- దేశంలోనే అతిపెద్ద సభ్యత్వం కలిగిన పార్టీ బీఆర్ఎస్
- గజ్వేల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ)**:బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పూర్తి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం ర్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల బసవరాజు యాదగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నీటి గుంతలో పడి మృతి చెందారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో బీఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన ప్రమాద బీమా 2 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని పార్టీ కార్యకర్త చిక్కుడు కిరణ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. ఒక్క గజ్వేల్ నియోజకవర్గంలోనే దాదాపు 97,500 సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ అన్నారు దాదాపు ఇప్పటివరకు 381 మృతుల కుటుంబ సభ్యులకు7 కోట్ల 62 లక్షల రూపాయలు బీఆర్ఎస్ ప్రమాద బీమా నుండి అందించడం జరిగిందన్నారు, కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం ప్రమాద బీమా లాంటి సౌకర్యాన్ని కల్పించారన్నారు, భారతదేశంలోని ఏ పార్టీ కూడా కార్యకర్తల కోసం ఇలాంటి సౌకర్యాన్ని కల్పించలేదన్నారు, కార్యకర్తను కంటికి రెప్పల బీఆర్ఎస్ కాపాడుకుంటుందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు, కార్యకర్తల కోసం ఏ ఆపద వచ్చిన తాము అందుబాటులో ఉంటామని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. రాబోయే ఎన్నికలలో అధికారం మనదే అని ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను కాంగ్రెస్ పథకాల అమలుకు నిరంతరం ప్రశ్నిస్తూ ఉండాలని కాంగ్రెస్ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలను పిలుపునిచ్చారు అబద్ధాలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో విఫలమై రోజుకు ఒక డ్రామా తో రాజకీయ లబ్ధి పొందుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అసమర్ధ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యమేలుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన ప్రజలు విసుగు చెందారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గుండా రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి,నాయకులు సంతోష్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి,నాయకులు లోలకర్ రెడ్డి, శివారెడ్డి, యాదగిరి,ఈదిరెడ్డి, మల్లా రెడ్డి, అహ్మద్ తదితరులున్నారు.



భీమా చెక్కును అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

# నాగిరెడ్డిపల్లిలో అయ్యప్ప పడిపూజ

**పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతాప్ రెడ్డి**



పడిపూజలో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**ములుగు, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ )**: ములుగు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో చల్లా నరసింహారెడ్డి గురుస్వామి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించగా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి,బీతఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదవ రెడ్డి,ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో పంటలు పండి ప్రజలు,రైతులు సుభిక్షంగా ఉండాలని అయ్యప్పస్వామిని కోరుకున్నట్లు వారు తెలిపారు.స్వామివారి అనుగ్రహంతో నియమని ఇష్టలతో 18 సంవత్సరాల పాటు నిర్విరామంగా మాలను ధరించి అయ్యప్ప సేవలో లీనమై 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహా పడిపూజ నిర్వహించగా గురుస్వామి నరసింహారెడ్డి నీ సన్మానించి అభినందించారు.ఈ మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు భారీగా తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. వీరితోపాటు గ్రామ ప్రజలు పాల్గొని స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# సమగ్ర శిక్ష అభియాన్ నిరవధిక సమ్మెకు మద్దతు



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కొండపాక, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ)**: సమగ్ర శిక్ష అభియాన్ నిరవధిక సమ్మెకు మద్దతు పలికి ఆర్థిక సహాయం అందజేసిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా లో సమగ్ర శిక్ష అభియాన్ చెందిన కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గం యొక్క సమ్మెకు మద్దతు తెలిపి వారికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. సమస్యల పరిష్కారంలో ఏ సమస్య అయినా పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి కిష్టయ్య, బాకీ చంద్ర భాను, బాధ్యులు నర్సింలు, రాములు ధర్నాకు హాజరై ప్రభుత్వం వెంటనే వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని డిటిఎఫ్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా రాజ్యాంగంలో చూపిన విధంగా ప్రతి ఒక్క వ్యక్తికి సమాన పనికి సమాన హక్కులు కల్పించాలని బాకీ చంద్ర భాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిపాలన తెస్తా అన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వీరి యొక్క న్యాయమైనటువంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారి యొక్క విధులకు హాజరు కావలసినటువంటి అవసరం ఉన్నందున వాళ్ళ కోరికలను తీర్చవలసినటువంటి అవసరం ఉందని డిటిఎఫ్ ప్రతినిధులందరూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా పాలన సక్రమంగా నిర్వహించాలంటే అందరి యొక్క పాత్ర అవసరం ఉంటుంది వారి స్థానాల్లో ఎటువంటి ఇతర సిబ్బందిని పెట్టకుండా వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరారు.

# మదన్మోహన్ ఆచార్యులకు సన్మానం



నియామకపత్రంను అందజేస్తున్న దృశ్యం

**కొండపాక, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ)**:హైదరాబాద్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో బ్రహ్మశ్రీ భూర్గోజు భాలబ్రహ్మము మాజీ సర్పంచ్‌ని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ఆచార్యులు నియామకపత్రం ఇచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లాల్ కోట వెంకటాచారి, కోశాధికారి రవీంద్ర చారి, ఉపాధ్యక్షులు రాళ్ల బండి విష్ణు చారి, రవీంద్ర చారి, శ్రీనివాసాచారి, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని సంఘ సభ్యులకు ప్రభుత్వ ఫలాలు అందే ఫిష్ చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాల్గొంటానాని తెలిపారు.

# మల్లికార్జున స్వామిక్షేత్రంలో దేవీనవావరణ హవనం



నవావరణ హవనం నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ)** : కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం దేవీనవావరణ హవనం నిర్వహించారు. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా స్థాపిత దేవతా హవనం,నవగ్రహ హవనం నవావరణ హవనం పూర్ణాహుతి జరిగాయి. ఈ హవనంలో పాల్గొన్న భక్తులకు విజయదుర్గా మాత అనుగ్రహంతో సత్సంకల్పాలు నేరవేరుతాయని హరినాథ శర్మ అన్నారు. శారీరక మానసిక సమస్యలు తొలిగడానికి వారి కుటుంబ సభ్యులు ప్రశాంత జీవనం గడుపడానికి అమ్మదయ అవసరమని దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ చెప్పెల హరినాథ శర్మ తెలిపారు. మోహన్ కృష్ణ శర్మ,వేదవ్యాస్ వైదిక నిర్వహణలో కార్యక్రమం జరుగగా క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు గట్టు విఠల్,మల్లోజు శ్రీశైలం,దేవసాని మల్లేశం లగిశెట్టి రాజు,చీకోటి రాజేంద్రప్రసాద్ మర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు . అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశార.


## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512121 | గిల్లల వి గౌడ్ | తండ్రి గిల్లల విష్ణువర్ధన్ గౌడ్ | ప్లాట్ నెం. 9, ఇస్నాపూర్, వినయ్, ఫ్లాట్ 463, సంగారెడ్డి, 8-34/28, హైదరాబాద్, తెలంగాణ- 502300 | 24-06-2024 | 732,689.02 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942510983 | బి ప్రవీణ్ కుమార్ | తండ్రి భావిశెట్టి లక్ష్మణ రావు | పి 20, భవానిపుర, అశోక్‌నగర్, అమీన్‌పూర్, మెదక్, ఆంధ్రప్రదేశ్- 502032 | 04-04-2024 | 109,867.22 |
| 3. | జూబ్లీహిల్స్ | 103942511940 | ఆకుల కరుణాకర్ | తండ్రి ఆకుల లక్ష్మయ్య | ఇ నెం.3-19, ఎన్సాన్‌పల్లె, సిద్దిపేట మండలం, మెదక్, ఆంధ్రప్రదేశ్- 502114 | 10-06-2024 | 714,016.36 |
| 4. | జూబ్లీహిల్స్ | 103942512025 | పుల్ల జి మానస | తండ్రి పుల్లగుర్ల | ఇ. నెం.1-42, చాంది, శివంపేట మండలం, మెదక్, తెలంగాణ 502334 | 15-06-2024 | 542057.41 |

**వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్